
కాలనీలో ఆలయ ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

ఆలయాలు ఆధ్యాత్మిక చింతనకు నిలయాలు: సబిత

ఎల్బీనగర్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): ఆలయాలు ఆధ్యాత్మిక చింతనకు నిలయాలని ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని పంజాల అనీల్‌కుమార్‌కాలనీలో విజయదుర్గ సమేత ఉమామహేశ్వరస్వామి ఆలయ ముఖ ద్వారాన్ని సోమవారం హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తాలతో కలిసి ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఇంటూరి విద్యారెడ్డి, అంకిరెడ్డి, బోయిని మహేందర్‌యాదవ్, బేర బాలకిషన్, అర్కల కామేష్‌రెడ్డి, ఆరుట్ల సురేష్‌కుమార్, రిషి, రాజ్‌కుమార్, నగేష్, రామ్‌నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

బాలాపూర్ గణేశ్ ఉత్సవాలకు రండి

● సీఎం రేవంత్‌రెడ్డికి ఉత్సవ సమితి ఆహ్వానం


రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న ఉత్సవ సమితి అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, పారిజాతారెడ్డి

సరూర్‌నగర్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): బాలాపూర్ గణేశ్ నవరాత్రి వేడుకలకు హాజరు కావాల్సిందిగా సీఎం రేవంత్‌రెడ్డిని ఉత్సవ సమితి ప్రతినిధులు కోరారు. ఈ మేరకు సోమవారం బడంగ్‌పేట్ మాజీ మేయర్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి తదితరులు సీఎంను ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. కార్యక్రమంలో బడంగ్‌పేట్ మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్‌రెడ్డి, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, దయారెడ్డి పాల్గొన్నారు.

ఆత్మరక్షణ కోసం కరాటే అవసరం: ఏసీపీ

చంపాపేట, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతో అవసరం అని ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య అన్నారు. రాజానాయక్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం సాగర్‌రింగ్‌రోడ్‌లో నిర్వహించిన బ్లాక్‌బెల్ట్‌ల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసీపీ, సీఐ వినోద్‌కుమార్ హాజరై చిన్నారి బాలబాలికలు కీర్తి, అర్జున్, ప్రణవ్, రామ్, చరణ్‌కు అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కోచ్ రాజానాయక్, సహకోచ్‌లు కిషోర్, ఈశ్వర్‌ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రతీ సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

మన్సూరాబాద్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): డివిజన్‌లో నెలకొన్న ప్రతీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా పని చేస్తున్నానని స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి పేర్కొన్నారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా సోమవారం డివిజన్ పరిధిలోని సహారాస్టేట్స్ కాలనీలో రూ.199.50లక్షలతో నిర్మిస్తున్న బాక్స్‌డ్రైన్ నాలా పనులను ఆయన స్థానికులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సయ్యద్ జానీ, సభ్యులు సుదర్శన్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, రాఘవేందర్, విజయలక్ష్మి, తృప్తి అగర్వాల్ పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు మంజూరు చేయాలి

చంపాపేట, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ బీజేపీ హస్తినాపురం డివిజన్ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ తహసీల్దార్ వేణుగోపాల్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హస్తినాపురం డివిజన్‌లోని నందనవనం, ఇంద్రసేనారెడ్డినగర్, జనార్దన్‌రెడ్డి బస్తీల్లో వందలాది మంది పేదలు రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారని, నెలలు గడుస్తున్నా వారికి కొత్త కార్డులు మంజూరు కాలేదన్నారు. అధికారులు వెంటనే దరఖాస్తులను పరిశీలించి కొత్తకార్డులు అందించాలని కోరారు. కార్యక్రమంలో గజ్జల రాజుగౌడ్, శశిధర్‌రెడ్డి, గౌని వెంకటేష్‌గౌడ్, అరుణాసింగ్, మస్కోటియా, కాటం శేఖర్‌గౌడ్, పాశం జీవన్‌రెడ్డి, కంది శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.


కేఎల్లార్‌ను కలిసిన మీర్‌పేట్ మునిసిపల్ కాంట్రాక్ట్ ఉద్యోగులు

కాంట్రాక్ట్ ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూస్తా

సరూర్‌నగర్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): మీర్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూస్తానని మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటైనప్పటి నుంచి పనిచేస్తున్న తమను విధుల నుంచి తొలగిస్తామంటూ కొందరు అధికారులు బెదిరిస్తున్నారని, ఇన్నాళ్లూ తమ సేవలను వినియోగించుకుని ఇప్పుడు తమను తొలగిస్తే ఎలా? అని ఆవేదన వ్యక్తం చేస్తూ సోమవారం కాంట్రాక్ట్ ఉద్యోగులు కేఎల్లార్‌ను తుక్కుగూడలోని క్యాంపు కార్యాలయంలో కలిసి మొరపెట్టుకున్నారు. దాంతో ఆయన వెంటనే మీర్‌పేట్ మునిసిపల్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాంట్రాక్ట్ ఉద్యోగులను తీసివేయొద్దని ఆయన సూచించారు. వారికి సమయానుకూలంగా జీతభత్యాలు సైతం అందజేయాలని పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విషయమై మునిసిపల్ ఉన్నతాధికారులతోనూ చర్చిస్తానని, ఉద్యోగులకు అన్యాయం జరగకుండా చూస్తానని హామీ ఇచ్చారు.

ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు తరలిన ఆశావర్కర్లు


హరీశ్‌రావుతో కలిసి సెల్ఫీ దిగిన మలక్‌పేటలోని ఆశావర్కర్లు

చాదర్‌ఘాట్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న డిమాండ్ల సాధన కోసం నగరంలోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేసేందుకు మలక్‌పేట నుంచి ఆశా వర్కర్లు సోమవారం పెద్దఎత్తున తరలివెళ్లారు. మాజీమంత్రి హరీష్‌రావుతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. నెలకు కనీస వేతనంగా రూ.18వేల చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ధర్నాలో డిమాండ్ చేసినట్లు ఆశావర్కర్ల యూనియన్ మలక్‌పేట ప్రతినిధి అపర్ణ తెలిపారు.

హనుమాన్ ఆలయ పాలకవర్గం ప్రమాణస్వీకారం

ఓల్డ్‌మలక్‌పేట, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): ఓల్డ్‌మలక్‌పేట రేస్‌కోర్సు రోడ్డులో ఉన్న హనుమాన్ ఆలయ నూతన పాలకవర్గం సోమవారం ఆలయ ప్రాంగణంలో ప్రమాణస్వీకారం చేశారు. చైర్మన్‌గా దేవులపల్లి నర్సింహారావు, ధర్మకర్తల మండలి సభ్యులుగా జగదీష్, అమర్‌నాథ్‌గౌడ్, గంటా శ్రీనివాస్ ప్రమాణస్వీకారం చేశారు. దేవాదాయశాఖ ఈఓ మార్తాండ, ఇన్‌స్పెక్టర్ కిరణ్ నూతన పాలకవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో నాయకులు బాబు శ్రీనివాస్, రవికుమార్, సుదర్శన్, నర్సింగ్‌రావు, ఫణిచందర్, కృష్ణ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బాబా రాందేవ్ యాత్ర

ఎల్బీనగర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మార్వాడీ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబా రాందేవ్ పాదయాత్ర భక్తిశ్రద్ధలతో సాగింది. అల్కాపురికాలనీ పార్క్ నుంచి శివరాంపల్లిలోని బాబా రాందేవ్ ఆలయం వరకు నిర్వహించిన ఈ పాదయాత్రలో మార్వాడీ సమాజంలోని పిల్లలు, పెద్దలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం మార్వాడీ సమాజ్ ఆధ్వర్యంలో ఈ పాదయాత్రను నిర్వహిస్తుంటారు. ఈ యాత్రను సోమవారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి అల్కాపురి పార్కులో ప్రారంభించారు. కార్యక్రమంలో మార్వాడీ సమాజ్ ప్రతినిధులు అమర్‌చంద్, కమల్, అల్కాపురికాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వంశీ, బీమ్‌సింగ్, పగడాల ఎల్లన్న, మెగారాజ్ పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న రేషన్ డీలర్ల కమీషన్ చెల్లించాలి

చంపాపేట, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు పిలుపు మేరకు రేషన్ డీలర్లకు 5నెలలుగా రావలిసిన కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ సోమవారం రంగారెడ్డి జిల్లా ఆదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డీఎస్‌ఓ వనజాతరెడ్డికి జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు కొక్కొండ వైకుంఠం, డీలర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైకుంఠం మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రేషన్ డీలర్లకు కమీషన్ రావలిసివుందని వారు పేర్కొన్నారు. నెలనెల కమీషన్ అందకపోవడంతో డీలర్లు ఇబ్బందులకు గురవుతున్నట్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే కమీషన్‌ను వేర్వేరుగా కాకుండా పాత పద్ధతిలోనే డీలర్లకు కమీషన్‌ను ఒకేసారి విడుదల చేసి డీలర్ల ఖాతా లో జమచేయాలని వారు అదనపు కలెక్టర్, డీఎస్‌ఓను కోరారు. కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు కొక్కొండ వైకుంఠం, సభ్యులు కొక్కొండ సూర్యప్రకాష్‌గుప్తా, తీగల యాదగిరి, విష్ణుమూర్తి, కృష్ణయ్య, రమేష్‌గుప్తా, మేగారెడ్డి, సంపత్, శ్రీధర్‌గుప్తా, కృష్ణారెడ్డి, వివేక్, శేషు, అమరేందర్, రమేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.


రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వైకుంఠం, డీలర్లు

చాదర్‌ఘాట్ : పెండింగ్‌లో ఉన్న రేషన్ డీలర్ల కమీషన్ తక్షణమే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ పౌరసరఫరాల విభాగం మలక్‌పేట సర్కిల్-1 రేషన్ డీలర్లు సోమవారం సర్కిల్-1 ఏఎస్‌వో నర్సింగ్‌రాజ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు పౌరసరఫరాల విభాగం మలక్‌పేట సర్కిల్-1 కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుంచి ప్రస్తుత నెల ఆగస్టు వరకు దాదాపు ఐదు నెలల కమీషన్ చెల్లించకుండా జాప్యం చేస్తుందని పలువురు రేషన్ డీలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రేషన్ డీలర్లకు కమీషన్ చెల్లించే విషయంలో సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలని మలక్‌పేట సర్కిల్-1 రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధి మురళీమోహన్ విజ్ఞప్తి చేశారు.



ఏఎస్‌వో నర్సింగ్‌రాజ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న మలక్‌పేట సర్కిల్-1 రేషన్ డీలర్లు

కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి : సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. వనస్థలిపురం డివిజన్ ఎఫ్‌సీఐకాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సదరు కాలనీలో సోమవారం పర్యటించి కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఎఫ్‌సీఐ కాలనీ ప్రధాన రహదారిపై నెలకొన్న వరదనీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వరదనీటి సమస్య పరిష్కారానికి జోనల్ కమిషనర్‌ను రెండు రోజుల క్రితం ఇక్కడికి తీసుకరావడం జరిగిందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి నిధులు సైతం మంజూరు కావడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్, శ్రీధర్‌గౌడ్, సతీష్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

కంటి దాతృత్వ ఉద్యమానికి మద్దతుగా ముందుకు రావాలి

చాదర్‌ఘాట్ : కంటి దాతృత్వ ఉద్యమానికి మద్దతుగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం జాతీయ కంటి దాతృత్వ పక్షోత్సవాల సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్ మూసారాంబాగ్‌లోని వాసన్ ఐ కేర్ ఆస్పత్రిలో వాసన్ ఐ బ్యాంక్ సంయుక్తాధ్వర్యంలో కంటి దాతృత్వంపై అవగాహన వాక్‌కు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన కంటి దాతృత్వ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ కళావతి, న్యాయవాది రామ్‌కల్యాణ్ చల్లా, డాక్టర్ నళినికాంత్, ఉదీత్, అజ్మానీ, నయనా, అరవింద్‌కుమార్ పాల్గొన్నారు.



కంటి దాతృత్వ అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


జాబ్‌మేళాను ప్రారంభిస్తున్న మాజీ ఐఏఎస్ కేవీ రమణాచారి

బ్రాహ్మణ జాబ్‌మేళాకు విశేష స్పందన

● 52 కంపెనీలు.. 1500 మందిలో 315 మంది ఎంపిక

మన్సూరాబాద్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నాగోల్ డివిజన్ రాక్‌టౌన్ కాలనీలోని గోటేటి కల్యాణ వేదికలో నిర్వహించిన బ్రాహ్మణ జాబ్‌మేళాకు విశేష స్పందన వచ్చింది. తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మునిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మేళాకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ మాజీ సలహాదారుడు, మాజీ ఐఏఎస్ అధికారి కేవీ రమణాచారి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, తెలుగు విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ నిత్యానంద్, ఐఏఎస్ అధికారి దేవసేన, మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్, బ్రాహ్మిణ్స్ ఆర్గనైజేషన్ ఫర్ సోషల్ సర్వీస్ ప్రధానసలహాదారు బసవరాజు శ్రీనివాసరాజులు విచ్చేసి మేళాను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ మేళాకు దరఖాస్తు చేసుకున్న సుమారు 1500 మంది అభ్యర్థులు విచ్చేయగా 52 కంపెనీల వారు నిర్వహించిన ఇంటర్వ్యూలో 315మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. కార్యక్రమంలో భాస్కరమూర్తి, రఘునందన్, నాగరాజు, శశిధర్, నవీన్‌కుమార్, చంద్రమౌళి, పవన్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మట్టి వినాయకుల పంపిణీ

చంపాపేట : చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో సోమవారం వైఆర్‌పీ ఫౌండేషన్ చైర్మన్ ఎలిశాల రవిప్రసాద్ సహకారంతో భక్తులకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు వాసుదేవరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ఫౌండేషన్ సభ్యులు శేషగిరిరావు, వెంకట్‌రెడ్డి, సుమన్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, సుధీర్ పాల్గొన్నారు.

కంచర్లకు శుభాకాంక్షలు

మన్సూరాబాద్ : నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని సోమవారం బీఆర్ఎస్ మన్సూరాబాద్ యువనాయకుడు జక్కిడి రఘువీర్‌రెడ్డి పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు నల్లగొండలోని కంచర్ల కార్యాలయంలో రఘువీర్‌రెడ్డి ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నాయకులు సతీష్, అఖిల్‌యాదవ్, సాయిగౌడ్ పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ఎల్బీనగర్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): గణేశ్ నవరాత్రి, నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని జీహెచ్ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ ఉపకమిషనర్ వంశీకృష్ణ కోరారు. సోమవారం హయత్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయత్‌నగర్ సర్కిల్ పరిధిలో వినాయక నవరాత్రి, నిమజ్జనోత్సవాలకు ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులలో వినాయకులను తరలించే సమయంలో ఎటువంటి ఆటంకాలు కలుగకుండా రోడ్లకు మరమ్మతులు చేయాలని ఇంజనీర్లకు సూచించారు. సమావేశంలో కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, చింతల అరుణాసురేందర్‌యాదవ్, నవజీవన్‌రెడ్డి, ఈఈ రమేష్‌బాబు, డీఈలు కనకయ్య, మహ్మద్ రఫీ, ఏఈలు లక్ష్మీ, దీపక్, స్వప్న, హేమునాయక్, కార్తీక్, ఏసీపీ విజయలక్ష్మి, శానిటేషన్ డీఈ నీలిమ, యూబీడీ మేనేజర్ లోకేష్‌కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

హయత్‌నగర్ : అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అపశ్రుతులు జరగకుండా గణేశ్ ఉత్సవాలను నిర్వహించాలని స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, సీఐ నాగరాజుగౌడ్ అధికారులను కోరారు. సోమవారం హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన అధికారుల సమన్వయ సమావేశంలో వారిద్దరు మాట్లాడారు. భారీ విగ్రహాలను తరలించే క్రమంలో మండపాల నిర్వహకులు పోలీసులకు, విద్యుత్, ఫైర్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. తొమ్మిది రోజుల పాటు అధికారులు చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హయత్‌నగర్ ఫైర్ ఆఫీసర్ యాదగిరి, విద్యుత్‌శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ బాలరాం, హరీష్, ఎస్‌ఐలు వెంకట్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రాజేశ్వర్, అరుణ్, సీవరేజ్ ఇన్‌చార్జి రాజేష్, వాటర్ లైన్‌మెన్ రమేష్ పాల్గొన్నారు.


హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో సమన్వయ సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన


హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తున్న టీటీఐ ఇన్‌స్పెక్టర్ రాచపుడి

కొత్తపేట, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): చిన్నారులకు రాచకొండ పిల్లల ట్రాఫిక్ శిక్షణ పార్కులో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నామని రాచకొండ ట్రాఫిక్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్ (టీటీఐ) ఇన్‌స్పెక్టర్ రాచపుడి అన్నారు. సోమవారం ఎల్బీనగర్ సాయినగర్‌లోని రాక్‌వుడ్స్ స్కూల్ నుంచి 43మంది విద్యార్థులు, కొత్తపేట యూరో కిడ్స్ స్కూల్ నుంచి 46 మంది విద్యార్థులు రాచకొండ పిల్లల ట్రాఫిక్ శిక్షణ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలుత విద్యార్థులకు పార్కు గోడలపై గల రంగురంగుల సైనేజీ బోర్డులపై ఉన్న ట్రాఫిక్ నిబంధనల సూచనలు, రోడ్ సైన్స్ చూపుతూ టీటీఐ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. ఫీల్‌లో చిన్నారిని సైకిల్‌పై కూర్చోబెట్టి బైకు నడిపేవారు హెల్మెట్‌ను పెట్టుకోవాలని బ్యాటరీ కారులో చిన్నారిని కూర్చోబెట్టి సీటు బెల్టు ఉపయోగాన్ని వివరించారు. కార్యక్రమంలో టీటీఐ ఆర్ఎస్ఐ సంతోష్, ఎస్ఐ నర్సింహారావు, ఏఎస్ఐ సోమ్‌నాథ్, సేఫ్టీ ట్రెయినర్ ప్రవీణ్, సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.

మద్యంమత్తులో వాహనాలు నడపరాదు

కొత్తపేట, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో వాహనాలు నడపడం ఊహించని నష్టాలకు దారితీస్తుందని రాచకొండ ట్రాఫిక్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్(టీటీఐ) ఇన్‌స్పెక్టర్ రాచపుడి తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ వాహనాల తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన వారిలో 121 మద్యం ప్రియులకు 121మంది కుటుంబ సభ్యుల సమక్షంలో టీటీఐ లెక్చర్ హాల్‌లో సోమవారం 10 విడతలుగా కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ ఎస్‌పీఓ అమరవర్ధన్‌రెడ్డి, ఎస్ఐ ఎస్‌పీఓ అల్లూరయ్య కౌన్సిలింగ్ సహా వాహనాల తనిఖీల ప్రాధాన్యతను వివరించారు.

బీసీ రిజర్వేషన్ల కోసం రాజీలేని పోరాటం చేద్దాం

● బీసీఐఎఫ్ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు

మన్సూరాబాద్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): బీసీ మహనీయుల స్ఫూర్తితో 42శాతం బీసీల రిజర్వేషన్ల కోసం రాజీలేని పోరాటం చేయాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు పిలుపునిచ్చారు. బీసీ ఇంటెల్లెక్చువల్ ఫోరం రంగారెడ్డి జిల్లా సదస్సులో భాగంగా బీసీ మహనీయుల సంస్మరణ సభను నాగోల్ డివిజన్ పరిధి కామినేనిచౌరస్తా సమీపంలోని బాలాజీనగర్‌లో గల స్వకులశాలి భవన్‌లో సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టి.చిరంజీవులు విచ్చేసి మాట్లాడుతూ మహనీయులు మహాత్మాజ్యోతిబాపూలే, సావిత్రీబాయిపూలే, వీపీ సింగ్ మండల్, శివశంకర్, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వంటి మరెందరో పోరాటాల కారణంగా బీసీలకు కొంత రిజర్వేషన్లు అమలవుతున్నాయని గుర్తుచేశారు. రాజ్యాధికారం సాధిస్తే తప్ప బీసీలకు ఆత్మగౌరవం, అభివృద్ధి జరగదని, రాజ్యాధికార సాధనకు ప్రతీ బీసీ బిడ్డ నడుం బిగించి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వాహకులు తెలంగాణ అసెంబ్లీ నమూనాను చిరంజీవులకు బహూకరించారు. సంచార జాతుల సంఘం అధ్యక్షుడు, బీసీఐఎఫ్ కోర్‌కమిటీ సభ్యుడు ఒంటెద్దుల నరేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ ఫోరం అధ్యక్షుడు బాలరాజ్‌గౌడ్, బీసీఐఎఫ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆలేటి శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు చామకూర రాజు, కేవీగౌడ్, కర్నాటి మనోహర్‌నేత, నక్క మహేష్ యాదవ్, చెన్నా శ్రీకాంత్, బొల్లం ఆంజనేయులు, మవిండ్ల లింగేష్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, రమేష్‌యాదవ్, పాలకూరి అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బీసీఐఎఫ్ చైర్మన్ చిరంజీవులు

యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోండి

అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): రైతులకు యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కొంతం మాధవరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాధవరెడ్డి మాట్లాడుతూ రైతులకు సకాలంలో యూరియా అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక బస్తా యూరియా కోసం రోజుల తరబడి ఎదురుచూసే దుస్థి తి నెలకొనడం బాధాకరం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యలతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు. వెంటనే రైతులకు సరిపడ యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. యూరియా కొరతను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు. లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు ముత్యాల యాదిరెడ్డి, ఆ పార్టీ మండల కార్యదర్శి అజ్మీర్ హరిసింగ్‌నాయక్, నారాయణరెడ్డి, అనిల్, ముజీబ్, నరసింహ పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం నాయకులు మాధవరెడ్డి

ఇద్దరు ద్విచక్రవాహనాల దొంగల అరెస్టు

● 4 వాహనాలు స్వాధీనం

మన్సూరాబాద్: ద్విచక్రవాహనాలను దొంగిలిస్తున్న ఇద్దరు పాత నేరస్థులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి నాలు గు వాహనాలను స్వాధీనపర్చుకున్న ఘటన సోమవారం నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ వివరాల ప్రకారం.. హయత్‌నగర్‌లో నివాసముండే నల్లగొండ జిల్లా మో త్కూర్‌కు చెందిన బ్యాండ్ మాస్టర్ వడ్డేపల్లి చందు(18), హయత్‌నగర్‌లో నివాసముంటూ వెల్డింగ్ పనులు చేసే మిర్యాలగూడ వాసి కన్నెబోయిన జ్ఞానేశ్వర్ అలియాస్ చింటు(22) పాత నేరస్థులు. నాగోల్ పత్తుల్లాగూడకు చెందిన జి.శివశంకర్ గౌడ్ ఈ నెల 14న తన హీరోహోండా స్ప్లెండర్ ద్విచక్రవాహనం(ఏపీ29ఏఎన్3119)ను మమతానగర్ రోడ్ నం.6 వద్ద పార్కింగ్ చేశాడు. రాత్రి తిరిగి వచ్చి చూసే సరికి వాహనం కనిపించకపోవడంతో నాగోల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు క్రైమ్ సబ్ఇన్‌స్పెక్టర్ నర్సింహ ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించి సీసీ కెమెరాల ఆధారంగా చందు, జ్ఞానేశ్వర్‌లను సోమవారం అదుపులోకి తీసుకుని విచారించారు. అడ్డగూడూరు పీఎస్ పరిధిలో ఒక ద్విచ క్ర వా హ న ం దొంగిలించిన కేసులో చందు కటకటాలకు వెళ్లగా, వీరిద్దరూ కలిసి నాగోల్ పరిధిలో రెండు, నల్లగొండ జిల్లా నార్కెట్‌పల్లి, నకిరేకల్ పరిధుల్లో ఒక్కో ద్విచక్రవాహనం దొంగిలించినట్లు అంగీకరించారు. న్యాయమూర్తి తీర్పు మేరకు నిందితులిద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 3 స్ప్లెండర్, ఒక ప్యాషన్ ద్విచక్రవాహనాలను స్వాధీనపర్చుకున్నట్లు సీఐ ఎండీఎం జానీ తెలిపారు.


నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న వాహనాలతో పోలీసులు

అనుమతి లేకుండా నడిపిస్తున్న ప్రైవేటు స్కూల్‌పై చర్యలు తీసుకోండి

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పసుమాముల గ్రామంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా కొనసాగుతున్న ఎక్స్‌లెన్సియా స్కూల్‌పై చర్యలు తీసుకువాలని కోరుతూ సోమవారం బీఆర్ఎస్వీ నాయకుడు వి. శివరంగారెడ్డి జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మూడు ఏళ్లుగా విద్యాశాఖ, సీబీఎస్ఈ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే యాజమాన్యం స్కూల్‌ను నడిపిస్తున్నారని తెలిపారు. అన్ని అనుమతులు ఉన్నాయంటూ తల్లిదండ్రులను తప్పుదోవ పట్టించి స్కూల్‌లో అడ్మిషన్ చేసుకున్నారని పేర్కొన్నారు. సీబీఎస్ఈ పేరుతో ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. అధిక ఫీజు దోపిడికి పాల్పడుతున్న స్కూల్‌పై జిల్లా, మండల విద్యాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. వెంటనే ఆ స్కూల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

వ్యక్తి అదృశ్యం

వనస్థలిపురం, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సం ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపి న వివరాల ప్రకారం.. వీరాంజనేయ కాలనీకి చెందిన గౌస్ మొహియుద్దీ న్(82) సోమవారం ఉదయం 10.30గంటలకు వనస్థలిపురంలోని ఎస్‌బీఐ బ్యాంకులో పని ఉన్నదని చెప్పి ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

స్టార్టప్ కంపెనీ ఏర్పాటే లక్ష్యంగా అడుగులు

చాదర్‌ఘాట్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): స్టార్టప్ కంపెనీని ఏర్పాటు చేయాలన్నదే లక్ష్యంగా దిల్‌సుఖ్‌నగర్‌లోని నోబుల్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు అడుగులు వేస్తున్నారు. ఎన్ఎస్ఐసీ, టీఎస్‌సీ ఆధ్వర్యంలో ఈనెల 22న నగరంలో 250 మందికి పైగా విద్యార్థులతో నిర్వహించిన పారిశ్రామిక ప్రదర్శనను నోబుల్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు సందర్శించారు. స్టార్టప్ కంపెనీని ఏర్పాటు చేసే ప్రక్రియపై ఎన్ఎస్ఐసీ టీఎస్‌సీ జనరల్ మేనేజర్ అబ్దుల్ ఖాదర్ నోబుల్ కళాశాల విద్యార్థులతో సోమవారం సంభాషించారు. దాని ప్రాముఖ్యతను వివరించారు. ఈసందర్భంగా విద్యార్థులు వ్యవస్థాపకత, వ్యాపార ప్రణాళిక, దేశ ఆర్థిక పురోగతిలో చిన్న తరహా పరిశ్రమల ప్రాముఖ్యతపై విలువైన సమాచారాన్ని పొందారు.